## 285 వ అధ్యాయం

## ٢٨٥ ـ بَابُ كَرَاهَةِ عَوْدِ الإِنْسَانِ فِي هِبَةٍ لَمْ يُسَلِّمْهَا إِلَى الْمَوْهُوبِ لَهُ وَفِي هِبَةٍ وَهَبَهَا لِوَلَدِهِ وَسَلَّمَهَا أَوْ لَمْ يُسَلِّمْهَا، وَكَرَاهَةِ شِرَائِهِ شَيْئاً تَصَدَّقَ بِهِ مِنَ الَّذِي تَصَدَّقَ عَلَيْهِ، أَوْ أَخْرَجَهُ عَنْ زَكَاةٍ، أَوْ كَفَّارَةٍ وَنَحْوِهَا، وَلاَ بَأْسَ بِشِرَائِهِ مِنْ شَخْصٍ آخَرَ قَدِ انْتَقَلَ إِلَيْهِ

## అప్పగించని కానుకను తిరిగి తీసుకోవటం, తమ సంతానానికి ఇచ్చిన కానుకను అది వారికి అప్పగించినా అప్పగించకపోయినా వాటిని తిరిగి తీసుకోవటం అవాంఛనీయం. తాను సదఖాగాగాని లేక జకాత్ లేక పరిహారం (కఫ్ఫారా)గా గాని ఇతరులకు ఇచ్చివేసిన వస్తువుల్ని తిరిగి వారినుండే కొనుక్కోవటం అవాంఛనీయం. ఒకవేళ ఆ వస్తువు వేరెవరి దగ్గరికయినా వెళ్ళిపోయిన తర్వాత దాన్ని వారి దగ్గరినుంచి కొనుక్కుంటే మాత్రం తప్పులేదు

١٦١٤ ـ عَنِ ابْنِ عَبَّاسٍ رَضِيَ اللهُ عَنهُمَا أَنَّ رَسُولَ اللهِ ﷺ قَالَ: «الَّذِي يَعُودُ فِي هِبَتِهِ كَالكَلْبِ يَرجِعُ فِي قَيْئِهِ» وَفِي رِوَايَةٍ:

1614. హజ్రత్ ఇబ్నె అబ్బాస్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: తాను వేరొకరికి ఇచ్చిన కానుకను తిరిగి వాపసు తీసుకునేవాడు వాంతి చేసు కొని తిరిగి ఆ వాంతినే నాకే కుక్కతో సమానం. (బుఖారీ-ముస్లిం)

«مَثَلُ الَّذِي يَرْجِعُ فِي صَدَقَتِهِ، كَمَثَلِ الكَلْبِ يَقِيءُ، ثُمَّ يَعُودُ فِي قَيْئِهِ فَيَأْكُلُهُ» متفقٌ عليه.
وفي روايةٍ: «العَائِدُ فِي هِبَتِهِ كالعَائِدِ فِي قَيْئِهِ».

వేరొక ఉల్లేఖనంలో ఇలా ఉంది: వేరొకరికి ఇచ్చేసిన తర్వాత సదఖాను వాపసు తీసుకునేవాడి ఉపమానం ఎలా ఉంటుందంటే వాంతి చేసుకొని మళ్ళీ ఆ వాంతి దగ్గరికే వెళ్ళి దాన్ని నాకే కుక్కలాగుంటుంది.

ఇంకొక ఉల్లేఖనంలో ఇలా ఉంది: ఇతరులకు కానుక ఇచ్చి తిరిగి వాపసు తీసుకునేవాడు వాంతి చేసుకొని తిరిగి ఆ వాంతిలోకే మరలే వానితో సమానం.

*(సహీహ్ బుఖారీలోని హిబా ప్రకరణం - సహీహ్ ముస్లింలోని బుయూ ప్రకరణం)*

## ముఖ్యాంశాలు

ఈ హదీసులో కానుకను వాపసు తీసుకునేవాణ్ణి కుక్కతో, అలాంటి కానుకను వాంతితో పోల్చటం జరిగింది. ఈ రెండూ మనుషులు విపరీతంగా అసహ్యించుకునేవే. అయితే ఈ పోలిక పరులకు ఇచ్చిన కానుకలకు మాత్రమే పరిమితమని పండితులు అభిప్రాయపడుతున్నారు. ఒకవేళ మనిషి తన సంతానానికో, మనవళ్ళకో లేక మునిమనవళ్ళకో ఏదయినా వస్తువు కానుకగా ఇచ్చి దాన్ని తిరిగి వాపసు తీసుకుంటే అది అంతటి తీవ్రమైన విషయం కాదనీ, అతను అలా తీసుకోవచ్చని పండితులు అంటున్నారు.

١٦١٥ ـ وَعَنْ عُمَرَ بْنِ الخَطَّابِ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: حَمَلْتُ عَلَى فَرَسٍ فِي سَبِيلِ اللهِ، فَأَضَاعَهُ الَّذِي كَانَ عِنْدَهُ، فَأَرَدْتُ أَنْ أَشْتَرِيَهُ، وَظَنَنْتُ أَنَّهُ يَبِيعُهُ

1615. హజ్రత్ ఉమర్ బిన్ ఖత్తాబ్ (రజి) కథనం: దైవమార్గంలో పోరాటం నిమిత్తం నేను ఒక గుర్రం విరాళంగా ఇచ్చాను. ఆ గుర్రాన్ని తన దగ్గర ఉంచుకున్న వ్యక్తి దాన్ని పాడుచేశాడు. (అంటే అతను సరిగా దాని బాగోగులు పట్టించుకోలేదు). అందుకని నేనే ఆ గుర్రాన్ని అతని దగ్గర్నుంచి కొందామని నిర్ణయించుకున్నాను. నాకయితే అతను దాన్ని తక్కువ ధరకే అమ్ముతా

بِـرُخْـصٍ، فَسَـأَلْـتُ النَّبِـيَّ ﷺ فَقَـالَ: «لَا تَشْتَرِهِ وَلَا تَعُدْ فِي صَدَقَتِكَ وَإِنْ أَعْطَاكَهُ بِدِرْهَمٍ، فَإِنَّ الْعَائِدَ فِي صَدَقَتِهِ كَالْعَائِدِ فِي قَيْئِهِ» متفقٌ عليه. قوله: «حَمَلْتُ عَلَى فَرَسٍ فِي سَبِيلِ اللهِ» مَعْنَاهُ: تَصَدَّقْتُ بِهِ عَلَى بَعْضِ الْمُجَاهِدِينَ.

తాడని భావించాను. తర్వాత (దీని గురించి) దైవప్రవక్త (సల్లం) ను అడిగాను. అందుకాయన, "దాన్ని కొనవద్దు. అతను దాన్ని నీకు ఒక దిర్హమ్‌కు బదులుగా ఇచ్చినాసరే, నీ సదఖాను వాపసు తీసుకోమాకు. ఎందుకంటే సదఖా చేసి తిరిగి తీసుకునే వాడు వాంతి చేసుకొని ఆ తర్వాత దాన్ని నాకే వాడితో సమానం." అని చెప్పారు. (బుఖారీ-ముస్లిం)

'హమల్‌తు' అంటే నేను దాన్ని ఒక యోధునికి సదఖా చేశాను అని అర్థం.

*(సహీహ్ బుఖారీలోని జకాత్ ప్రకరణం -సహీహ్ ముస్లింలోని హిబాత్ ప్రకరణం)*

## ముఖ్యాంశాలు

దానంగా ఇచ్చినవాటిని డబ్బులిచ్చి అయినా కొనరాదని ఈ హదీసు ద్వారా బోధపడుతోంది.